# పరంధామయ్య



శ్రీపాత్రో

"పరంధామయ్యగారూ."

పరంధామయ్య ఆ పరిస్థితిలో లేడు. రేపు అత్త వారింటికి వెళ్ళిపోయే పెద్దకూతురు విజయకు పెట్టాల్సిన సారెను గురించి ఆలోచిస్తున్నాడు. చక్కగా ఫాను క్రింద కుర్చీలో కూర్చొని, చాలసేపటినుండి ఫైలు చూస్తూ చివరికి సంతృప్తికరంగా నిట్టూర్చిన ఆఫీసరు ఆనందరామంగారు ఫైలు యిచ్చేసే నిమిత్తం పరంధామయ్యను అప్పటికి మూడు సార్లైనా పిలిచి ఉంటారు. ఆలోచనలలో మునిగి పోయిన పరంధామయ్యకా పిలుపులు వినిపించ లేదు. అందుకు ఆనందరామంగారు కొంచెం ఆశ్చర్య పడ్డారు. 'పరంధామయ్య యెప్పుడు తనచెంత యింత పరాకుగా వుండలేదు ఫైలు చూస్తున్నంత సేపు తనవేపే చూస్తూ గడిపేవాడు. అలాంటిది యివాళ మూడుసార్లు పిలిచినా పలుకకుండా ఆలోచనల్లో తలమునకలవుతున్నాడు.' ఇలా అనుకొన్న ఆనందరామంగారు గంభీరంగా నవ్వుకొన్నారు తలకాయ కొంచెం తాటించి ఆఖరుసారిగా గట్టిగా పిలిచారు.

ఆ ఆఖరు పిలుపుకు ఉలిక్కిపడి, సర్దుకొని లేచి వినమ్రతగా ఫైలందుకొని నమస్కారం పెట్టి యివతల కొచ్చేశాడు పరంధామయ్య

తనసీట్లో కూర్చోకుండా ఫైలు నక్కడ పెట్టేసి, టీ కోసం వెళ్ళాడు పరంధామయ్య. కాఫీ క్లబ్బులో అయ్యరు కొంతసేపు మాట్లాడి 'నెల నెలా జీలప్పు ఎక్కువగా వదిలేయడం బాగులేదని, టీ తాగడం కాస్త తగ్గించుకోమని 'సలహా' లాంటి దెప్పిపొడుపు పొడిచాడు. త్రాగిన టీ వంట అదే ఎక్కువ వేడి అనిపించింది కాబోలు పై కండు వాతో మొహం తుడుచుకుంటూ వచ్చి తనసీట్లో కూర్చున్నాడు. సీట్లో కూర్చొన్న పరంధామయ్యను మళ్ళీ ఆలోచనలు దోమల్లా ముసురుకొన్నాయి.

అయ్యరెంతమాటన్నాడు! ఛ! ఎంత ఎక్కువ జమ కడదామన్న అవకుండా వుంది. అనవసరంగా వాడిచేత మాట ఎద్దాను. అనవసరంగా ఏం? అవసరంగానే మాటపడ్డాను. ఎవరి డబ్బు వాళ్ళడగరూ? అడగకుండా తనకి అడిగించుకోవడాలు అలవాటేగా? ఎంతోమందికి తాను బాకీలివ్వాలి. జీతం రాబోయే సరికి ఎన్నో అప్పులు రెడీగా ఉంటాయి. వాటికి తోడు రేపు విజయ అత్తవారింటికి వెళ్ళేందుకు సారె కేమైనా అప్పుచేయాలి. ఎలా? ఎవరినడగడం? ఇలా ఆలోచిస్తున్న పరంధామయ్యకు మళ్ళీ ఆఫీసరు దగ్గరనుంచి కబురొచ్చింది. గతుక్కుమన్నాడు పరంధామయ్య. ఇప్పుడే ఒక అరగంట క్రితం లోను ఆఫీసరు దగ్గరికి వెళ్ళి వచ్చాడే? ఒకవేళ ఫైలులో తప్పులున్నా వెంటనే అడిగివుండేవాడుగా? ఒక వేళ అక్కడ తానేమైనా తప్పుగా ప్రవర్తించాడా? ఒకవేళ నిద్రవచ్చి నిద్రపోయాడేమోతను? ఒకవేళ అలా జరిగినా, వెంటనే ఆఫీసరు మందలించి ఉండే వాడే? "హా! తినబోయేదానికి రుచి అడగడం ఎందుకు?" అనుకుంటూ ఆఫీసరు దగ్గరికెళ్ళాడు. లోనికెళ్ళి నమస్కారం పెట్టాడు. ఆఫీసరు కుర్చీ చూపించగా కూర్చున్నాడు పరంధామయ్య. పైన ఫాను చిన్న శబ్దం చేస్తూ తిరుగుతూంటే ప్రశ్నార్థకపు మొహంతో ఆఫీసరువంక చూశాడు.

ఆఫీసరు ఆనందరామంగారు యిలా అన్నారు:

"చూడండి పరంధామయ్యగారు? మీరు ఆఫీసులో బాగా పనిచేస్తారని పేరు తెచ్చుకున్నారు. మీరు చాల మంచివారని, నన్ను కూడ మీరలాగే ఎంచు కున్నారని నే ననుకున్నాను."

"చిత్తం! మీరెప్పుడు నన్ను గౌరవంగానే చూస్తున్నారు!" మాటలు తడబడగా అన్నాడు పరంధామయ్య

'అయితే మరి మీరు నన్ను గౌరవిస్తున్నారా?' మళ్ళీ ప్రశ్నించారు ఆనందరామంగారు.

పరంధామయ్యకు ఏం జవాబు చెప్పాలో తోచ లేదు? "నన్ను గౌరవిస్తున్నారా??" అని సూటిగా అడుగుతాడేమిటి? ఇలా ఎవరైనా అడుగుతారా? ఒకవేళ ఆఫీసరుమీద ఏ గుమస్తాకైనా గౌరవం ఉన్నా లేకున్నా, ఆఫీసరిల అడిగినప్పుడు 'గౌరవిస్తున్నాన'నే చెబుతాడుకదా? ఆ విషయం తెలిసి కూడ ఆఫీసరు ఎననెందుకడిగినట్లు? ఇంకేదైనా కారణ ముండి యుండవచ్చు ఆ కారణం ఏమై ఉంటుందో?

తాను వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆలోచనల్లో పడి లేచుకోకపోవడం చూసి ఆనందరామంగారు నవ్వుతుని 'ఏమండి...!' అని పిలిచారు. ఆ పిలుపుతో 'చిత్తం' అంటూ లేచుకున్నాడు. దానికి మరీ నవ్వు వచ్చింది ఆనందరామంగారికి.

పరంధామయ్య ఎప్పుడూ యింత పరధ్యానంగా ఉండలేదు. ఈవాళ యిలా ఆలోచనా సముద్రంలో మునిగిపోవడాని కేదో బలమైన కారణమే ఉండి ఉండాలనిపించింది. పరంధామయ్య చాల పేద వాడని అతని వాలకమే చెబుతోంది.

చారల చవకబారు కమీజు, ఖద్దరు పంచె, పాత కళ్ళద్దాలు, పట్టెబుర్ర, లోతుకుపోయిన కళ్ళు, దీనంగా కన్పిస్తాడు. పాపం ఆరుగురు పిల్లలు. వెనక ఆస్తి నాస్తి. ఇవన్నీ ఆనందరామంగారెరుగు దురు, ఇతర గుమస్తాలు చెప్పడం వలన

"చిత్తం! అంటారేమిటి? నా మీద మీకు గౌరవముందా?"

"చిత్తం! ఎన్నింమాట! మీలాంటి మంచివారిపైన దురభిప్రాయం ఎవరికుంటుంది? ఏనాడైనా, ఎవరైనా ఎత్తిపొడుపుమాట అనలేదు."

"మరి నాతో సన్నిహితంగా ఎందుకు మాట్లాడరు? నేను ఆఫీసర్ననా? లేక యిలా కుర్చీలో కూర్చుంటే నాకు గర్వం వచ్చేస్తుందనా? నాకు అలాంటి గర్వాలేవీ లేవు. అలా నేనే అనకూడదు అనుకోండి. ఒక దగ్గర పనిచేసేవాళ్ళ మంగరము కలిసి మెలిసి ఉండాలి గాని, ఎవరో ముక్కు మొహం తెలీనివారిలా ఉండడం నాకిష్టంలేదు. మనసు విప్పి మాట్లాడుకోవాలి కష్టసుఖాలందరికీ ఉంటాయి ఈవాళ మీరేదో పన్ని గురించి ఆలోచిస్తున్నట్లు ఉన్నారు? ఏమైనా డబ్బు కావాలా?" అని పెద్ద ఉపన్యాసం యిచ్చారు ఆనందరామంగారు

పరంధామయ్యకు ఆనందించాలో, ఆశ్చర్య పడాలో అర్థంకాలేదు. నిజంగా తనకోక ఏక్షరూపా యులు ప్రస్తుతం అవసరం. 'ఏం చెయ్యాలి భగవంతుడా?' అని ఆలోచిస్తున్న తనకు "ఏమైనా డబ్బు కావాలా?" అని ఆఫీసరు గారంటే తీసుకోవాలనే ఉందిగాని, ఆఫీసరుగారెంటి? తనకు ఎందుకు అప్పు యివ్వడమేంటి? అటువంటి వాళ్ళ దగ్గర ఋణంచేస్తే ఖచ్చితంగా అప్ప పైసమేల తిరిగి

# పరంధామయ్య

యివ్వేయ్యాలి? తీరా యిచ్చినా, "ఏమిటయ్యోయ్! ఉచితంగా యిచ్చేస్తున్నావ్, జీతంగాక పై కష్టీ ఏమైనా లభించిందా? ఏమిటి??" అని అడుగుతారు. ఇన్ని ఆలోచనల్లో నున్న పరంధామయ్య మళ్లీ పరధ్యానంలో పడ్డాడు.

ఆనందరామంగారు "పరంధామయ్యగారూ! అంగా మీకు 'పరధ్యానం రామయ్య' అని పేరు పెట్టబోయి "పరంధామయ్య" అని పేరుపెట్టారు ఏమిటండీ ఆలోచనలు." అని కొంచం గట్టిగానే నవ్వుతూ అన్నారు.

"అబ్బే! ఏమీలేదండీ! మీ దయకు కృతజ్ఞుడ్ని! నా కేమీ అక్కరలేదు! క్షమించండి!" అనేశాడు.

"సరే మీయిష్టం! అవసరం అయితే మొహమాట పడకండి! వెళ్లిరండి" అన్నారు ఆనందరామంగారు.

ఆఫీసరు దగ్గర్నుంచి వచ్చేస్తుంటే అందరూ వింతగా చూస్తున్నారని గ్రహించి మొహం మాడ్చేసుకున్నాడు పరంధామయ్య. పరంధామయ్య ముఖం మాడ్చేసుకోవడం చూచి ఎవరు ఏమీ పల్కరించలేదు తోటి గుమస్తాలు.

సీట్లో కూర్చుని, కళ్లద్దాలు తీసేసి ముఖం తుడుచుకున్నాడు. ఏఫైలు ముట్టుకో బుద్ధిపుట్టక అలాగే వెనక్కి వాలాడు పరంధామయ్య.

కుర్చీకి చేరబడి "ఆనందరామం గారివాళ ఎందుకలా మాట్లాడారు? తాను డబ్బుకోసం బాధపడుతున్నట్టు యితనికెలా తెలిసింది? తానడగకుండా యిస్తానన్న అప్పును తృణీకరించడం జరిగింది కదా? మరెవరైనా అడిగితే లభిస్తుందా? పోనీ బట్టల షాపువాడ్ని అరువు, చీర, జాకెట్టుగుడ్డ అడుగుదామంటే, విజయ పెళ్లికి చేసిన అప్పే యింకా తీరలేదు! మళ్లీ ఎలా యిస్తాడు? ఛీ! ఛీ! తనదీ ఒక బ్రతుకేనా? అడుగడుగుకు అప్పులు చేశాడు. ఎవరికోసం చేశాడివన్ని? తన సంతాన రత్నాల కోసం. తానొక్కడు అయితే యింత బాదరబందీ ఉండేదికాదు.

తనకు ఆరుగురు సంతానం అందరికంటె పెద్దది విజయ. విజయ తర్వాత, సరోజ, ఆ తరువాత జోగారావు, జోగారావు తరువాత సన్యాసిరావు, తరువాత సూర్యారావు, తరువాత మొన్న రెండు సంవత్సరాల క్రితం పుట్టింది సుశీల

విజయ ధర్డుఫారం చదివింది. దానికి పెళ్లి చెయ్యబోయేసరికి తాను "ట, ఠ" లు గుణించాడు అడగరానివాడినల్లా అప్పు లడిగాడు. ఎన్నో సంబంధాలు తప్పిపోగా చివరికీ సంబంధం అయిదువందల పదహార్లకు ఎస్. ఎస్. ఎల్. సి. కుర్రాడితో సెటిల్ యింది. అయిదువందలు దక్షిణ లాంటిది. అవి ఒకరి దగ్గర తెచ్చాడు. ఆ అయిదు వందల అప్పుకోసం వెళ్లినపుడే జగన్నాథరావు ఒక మాట అన్నాడు. "ఏమండీ పరంధామయ్యగారూ! మీకు వచ్చే జీతం మీ పొట్టకూటకే చాలనపుడు, మళ్లీ 'జీతం రాగానే యిచ్చేస్తానంటూ' వాళ్లదగ్గర వీళ్లదగ్గర అయిదు, పది చేబదుళ్లు పట్టుకెళ్లతారెందుకు? అప్పారావు దగ్గర పదిరూపాయలు మూడు నెలల క్రిందట తీసుకుని యిప్పటి కొచ్చి యివ్వలేదని మొన్న నాతో అన్నాడు!"

ఆ మాటలు చాలవ్, తన గుండెల్ని పిండడానికి. ఆనాడు తను తన గుమస్తా ఉద్యోగాన్ని ఎన్నిసార్లు తిట్టుకున్నాడో! తన తండ్రి మెట్రిక్ కంటే తన నెక్కువగా చదివించనందుకు తిట్టుకున్నాడు అయితే తాను తన కొడుకును పైకి చదివించగలిగాడా? నాపిండాకూడు! తన పెద్ద కొడుకు జోగారావు పట్టి పోకిరి వెధవ. వాడింకా పైకి చదువు రాడా? థర్డుఫారంలోనే ములం బంకలా అంటుకుపోయాడు. వెధవ యీ గుమస్తాగిరికైనా చదువుతాడో లేదో? దద్దమ్మ! మళ్లీ గుమస్తా గిరిమీద కోపం వచ్చింది. వెధవది "గుమస్తా....!" అంటూ చివర్న పొడుగాటి అక్షరముంటే మాత్రం లాభం ఏంటి? నీకు బాదరబందీ లావురా? అన్నట్లు చక్కగా "ఆఫీసరు" ఎంత మంచిది. చివర్న పొట్టి అక్షరముంటే ఏం? రాబడి ఎక్కువ. పని తక్కువ తన గిరికే పేరు పొడుగు. రాబడి కురచ. ఏమి చేస్తాం! ఎవరి ఖర్మ వారిది.

శుభ్రంగా అలసిపోయాడు పరంధామయ్య ప్యూను అప్పటికే తలుపులన్నీ మూసేస్తున్నాడు. ఆలోచనలనుంచి తేరుకున్న పరంధామయ్య ఆశ్చర్యంలో పడ్డాడు, ఆశ్చర్యంలోనుంచి తేరుకుని ఆఫీసునుండి బయట పడ్డాడు.

*　　*　　*

పరంధామయ్య యింటికి చేరుకోబోయేసరికి కొడుకు జోగారావు పెడకను చేతులతో పట్టుకుని ఉన్నాడు ఎక్కడికో బయలుదేరినట్లున్నాడు వాడికి కొద్ది దూరంలో జయ నెత్తుకుని నిల్చుంది భార్య మీనాక్షి.

"ఏమిటి సంగతి?" అన్నట్లు భార్య ముఖంలోకి చూచాడు పరంధామయ్య.

"వాడు సినిమాకు వెళతాడట! డబ్బులియ్యమని అడుగుతున్నాడు. నేనేం చేసేది?" అంది మీనాక్షి

"ఉరి పోసుక చావు" అని కొడుకువైపు తిరిగి "ఏంరా? తిన్నది చాలక మళ్లీ సినిమా ఒకటి చూస్తావా? సిగ్గులేకుండా? థర్డుఫారం డింకీలు మీద డింకీలు కొట్టించి, సినిమాలు, డ్రామాలు తిరుగుతున్నావ్! పొట్ట చింపితే అక్షరం ముక్క లేదు. వెధవా! యివాల్టినుండి సినిమాకు బయలుదేరు నీవు చెప్తేస్తాను. లోపలికిపోయి చదువుకో" గద్దించి అన్నారు.

"అబ్బ! నేనివేళ ఎలాగైనా సినిమాకి వెళ్లాలి. నా ఫ్రెండ్స్‌తో వస్తానని చెప్పాను." గుమస్తు తండ్రికి కోపం వచ్చిందన్న సంగతి పట్టించుకోలే దన్నట్లుగా అన్నాడు జోగారావు.

పరంధామయ్యకు కోపం మించింది. అసలే చికాకుతో వున్నాడు. "వెధవ ఫ్రెండ్స్! ఫ్రెండ్సట! ఫ్రెండ్స్! ఆ చచ్చువెధవలతోకూడే .... యిలా తయారయ్యావ్! దరిద్రుడా! రేపటి తరువాత బ్రతకడం ఎలారా దేముడా అనే భయంలేదేం నీడికి! దరిద్రగొట్టు వెధవ. లోపలికెళ్లు! లోపలికెళ్లరా....''

"అబ్బ నే వెళ్లను ..."

"వెళ్లవూ..." ఒకటి రెండు మూడు....! వరుసగా తగిలాయి జోగారావుకు. అడ్డుపడబోయిన మీనాక్షి కూడా ఆ దెబ్బలరుచి రెండింటివల్ల తెలుసుకుంది. ఏడ్చుకుంటూ వీధిలోకి పారిపోయాడు జోగారావు. "ఛీ! వెధవా!" అని తిట్టుకుని బొక్కి కుర్చీలో కొంతసేపు కూర్చుని మళ్లీ బజార్లోకి బయలుదేరారు.

త్రోవలో రెండవకూతురు సరోజ ఎదురయి, "నాన్నా! ఒకరి దగ్గర పాతిక రూపాయలు అప్పు తెచ్చాను" అని తండ్రిచేతి కియ్యబోయింది. ఆమె ముఖంలోకి జాలిగా చూశాడు పరంధామయ్య. సరోజ యిప్పుడు పి. యు. సి. చదువుతోంది కాలేజీలో. పాత బట్టలు కట్టుకుంది. ట్యూషన్లు చెబుతూ తన పుస్తకాలు, ఫీజులకు సర్దుకుంటుంది. ఎస్. ఎస్. ఎల్. సి. తో మానేసి ఉద్యోగం చేస్తానంటే పరంధామయ్యే వప్పుకోలేదు.

తండ్రి తదేకంగా తనకేసి చూడటం గమనించి "నాన్నా" అని తలవంచేసింది కళ్ల నీళ్లు తుడుచుకుని "అమ్మా! నీవు కూడ అప్పులు చేస్తున్నావా?" అని పాతిక రూపాయలు తీసుకొని బయలుదేరాడు. మరొక పాతిక రూపాయలకోసం తిరగరానిచోటంతా తిరిగాడు. అప్పారావు, అనంతరావు, శేషయ్య, శ్రీనివాసం, సీతారామయ్య, వీళ్లందరు యింటి వద్ద దొరక లేదు. ఒకవేళ ఉన్నా యిస్తారో మానుదురో? ఏం చెయ్యడం అనుకుంటూ పార్కు బెంచీ మీద కూర్చున్నాడు. రాత్రి ఎనిమిదయ్యింది. ఇంతలో ఆనందరామంగా రొచ్చారు. ప్రాణం లేచి వచ్చినట్లయింది గాని మళ్లీ అడగ బుద్ధికాలేదు. ఆనందరామంగారు వచ్చి బెంచీమీద కూర్చున్నారు. ఆమాట యీమాట మాట్లాడి చివరకు "నాకు తెలుసు పరంధామయ్యగారు! మీరు అనవసరంగా యిబ్బంది పడకండి! అడగడానికి మొహమాట పడతారెందుకు!" అని ఏభై రూపాయ లిచ్చి వెళ్లారు పరంధామయ్య కృతజ్ఞతతో నమస్కరించాడు.

*　　*　　*

మరునాడు వెళ్లిపోయేప్పుడు విజయ తన కాళ్లకు నమస్కరించి "నాన్నా! మిమ్మల్ని చాలా బాధ పెట్టాను! ఆయన యిదే ఆఖరు ఉత్తరం అని రాయకపోతే మరొకసారి బయలుదేరినా మీరు యింత కష్టపడకపోదురు" అని కన్నీళ్లు కార్చింది. ఆమె నోదార్చి స్టేషనుకు దిగబెట్టి ఆఫీసుకు రాబోయేసరికి ఆఫీసరుగారు రమ్మన్నారు ఆత్రుతగా వెళ్లిన పరంధామయ్య ఆఫీసరుగారన్న మాటలకు నీరు గారిపోయాడు. "ఆ ఏభై రూపాయలు యివ్వనవసరంలేదు లెండి! మూడు రోజుల క్రితం మీకు వ్రాయమని యిచ్చిన ఫైలు నే చెప్పినట్లు దిద్దేసి వ్రాయండి మీకు మరో ఏభై ముట్టుతాయి" తాను కొత్తగా ఆఫీసులోకి వచ్చినప్పుడు తన తోటి గుమస్తా "ఆఫీసరు చాల మంచివాడోయ్ తన సుఖం, యితరుల సుఖం కూడా చూస్తాడు" అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి పరంధామయ్యకు.